బీఆర్‌ఎస్ పాలనలో అన్నివర్గాల సంక్షేమం

● మల్కాజిగిరిలో భారీ మెజార్టీ ఖాయం ● బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి


మచ్చబొల్లారంలో ఆరెకటిక సామాజికవర్గం సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి




మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న ముస్లింలు

అల్వాల్/గౌతంనగర్: బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మచ్చబొల్లారంలో ఆరె కటిక సామాజికవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకటిక సామాజికవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు, డోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో ముస్లింలు రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు పలకాని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కేటీఆర్ రోడ్ షోతో బీఆర్‌ఎస్‌లో జోష్...

మల్కాజిగిరి: మల్కాజిగిరి బీఆర్‌ఎస్‌లో కేటీఆర్ రోడ్ షో జోష్ నింపింది. మరో నాలుగు రోజుల్లో ప్రచారం గడువు ముగుస్తుండగా కేసీఆర్ ప్రచారానికి రావడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభించిందని కేసీఆర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. పార్టీ వీడిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీకి చెందిన కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ స్థాయి నాయకులు రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీకి చెందిన నలుగురు కార్పొరేటర్లు ఉండటం, ఉద్యమకారుల చేయూత, అమలైన సంక్షేమ పథకాలు, కేసీఆర్ ప్రకటించిన పథకాల మ్యానిఫెస్టోతో విజయం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.


ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి


మల్కాజిగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్లు


మల్కాజిగిరి రోడ్‌షోలో కేటీఆర్


అవ్వా.. నీ ఓటు నాకే..

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి రాంచందర్‌రావు


చెప్పులు కుట్టే వ్యక్తితో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

మల్కాజిగిరి/అల్వాల్: ఈసారి ఎన్నికల్లో గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి రాంచందర్‌రావు అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసారి ఎన్నికలు మల్కాజిగిరిలో భిన్నంగా ఉన్నాయని, ప్రధాన పార్టీల అభ్యర్థులు, మంది బలం, ధన బలంతో గెలవాలని చూస్తున్నారని, విజ్ఞత గల ఓటర్లు ఆలోచించాలన్నారు. 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో అనేక సమస్యలపై కోర్టులను ఆశ్రయించి విజయం సాధించానన్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, ఈసారి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, సీనియర్ నాయకులు బాలలింగం, డి.ఎస్‌వెంకటేష్, డాక్టర్ నర్సింహగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అంజయ్య, సుస్మిత తదితరులు ప్రచారం నిర్వహించారు.


బీజేఆర్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రాంచందర్‌రావు

ఓటు విలువను అందరూ తెలుసుకోవాలి



బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని ఉస్మానియా విద్యాలయం స్కాలర్ కిరణ్ అన్నారు. చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉస్మానియా విద్యాలయం స్కాలర్స్ విద్యార్థులకు ఓటు హక్కు, ఓటు విలువపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజ హితం కోరి సేవ చేసే వారిని ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్లు శ్రావణ్ కుమార్‌రెడ్డి, అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమా, బి.శ్రీధర్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో బీజేపీ జెండా ఎగరేద్దాం..

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్


హబ్సిగూడలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు


ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ తదితరులు

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి అన్నారు. ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో గడపగడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు, గతంలో ఉప్పల్‌లో ప్రభాకర్ చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. ప్రభాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలేటి శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌గౌడ్, వెంకటేష్, రాములునాయక్, గణేష్, నరసింహ, రాంచందర్, దొడ్డి యాదగిరి, తిరుపతిరెడ్డి, యోగేష్, సబిత, నిర్మల, మాధవి, సుజాత పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

హబ్సిగూడ: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్ అన్నారు. బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కి మద్దతుగా శుక్రవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్ హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్, వాసవీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రచారానికి అనూహ్య స్పందన

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, వాసవి నగర్, రాంరెడ్డినగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, సీనియర్ బీజేపీ నేత గద్దం సాయికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాల్సిందిగా కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు ఎల్లాచారి, రాగి లతారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం ఎంతో కృషి చేస్తోందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లోని కుతుబ్‌షాహి మసీదులో ఆయన శుక్రవారం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముస్లింలు ఓటేసి గెలిపించాలన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల మైనార్టీల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారిని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం ఐక్యంగా కృషి చేద్దాం



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు, నాయకులకు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బోడుప్పల్‌లో శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ సతీమణి, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి గడప గడప కార్యక్రమంలో అయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల మొగ్గు చూపుతున్నారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆరు గ్యారంటీలతో వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉట్కూరి శారద, కో ఆప్షన్ సభ్యురాలు బత్తుల సుగుణ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు తోటకూర రవీందర్ యాదవ్, నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉప్పుగళ్ల ప్రశాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాదసభ

మేడిపల్లి: పీర్జాదిగూడ కార్పొరేషన్ 23వ డివిజన్ సాయిహిల్స్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ దొంతమళ్ల శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. కార్యక్రమనికి మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్ హాజరయ్యారు. బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దర్గ దయాకర్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దొరల పాలన అంతం

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: దొరల పాలన అంతం చేయగలిగిన సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ సీనియర్ నేత బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో రానుంది కాంగ్రెస్సే అన్నారు. ఉప్పల్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈసారి ఉప్పల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీలకు డిపాజిట్లు గల్లంతు చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉందని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే ఉప్పల్ రూపురేఖలను మార్చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం గట్టయ్య, దంతురి రాజూగౌడ్, బాలరాజ్‌గౌడ్, కప్పర సాయిగౌడ్, మధుసూదన్‌రెడ్డి, ఫసియుద్దీన్, నెమలి అనిల్, పర్వతాలు, ప్రభాకర్‌రెడ్డి, రవి, బెల్లం కృష్ణ, ఐలయ్య, నిర్మల, మున్ని భేగం తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరిస్తా

కుషాయిగూడ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని ఆటో యూనియన్ నాయకులకు ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ చక్రిపురం చౌరస్తాలో ఆటో యూనియన్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానుంది కాంగ్రెస్ ప్రభుత్వామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆటో యూనియన్ నేతలను కోరారు.

కాంగ్రెస్ గెలుపు సునాయాసం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్, గోఖలేనగర్, ఎండోమెంట్ ఆర్టీసీ కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ కార్పొరేటర్ మందముల రజితా పరమేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు, నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూస్తే ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి గెలుపు సునాయాసం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు గరికె సుధాకర్, కంది ఆగిరెడ్డి, అరుణ్, శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మందముల పరమేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు


మల్లాపూర్‌లో పాదయాత్ర చేస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి


చక్రిపురంలో ఆటో యూనియన్ నేతలతో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

మైనార్టీల సంక్షేమానికి కృషి చేసింది కాంగ్రెస్

ఉప్పల్: మైనార్టీల సంక్షేమానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అన్ని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉప్పల్ భరత్‌నగర్‌లో పెద్ద మజీద్‌లో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 30వ తేదీన ఓటింగ్‌లో పాల్గొని చేతికి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.


ఉప్పల్ మజీద్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

అన్నగా అందరికీ అండగా ఉంటా..

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్: పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ రాంరెడ్డి నగర్, వాసవినగర్ తదితర కాలనీలో బస్తీల్లో శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలు నేతలతో కలిసి విస్తృతంగా పాదయాత్రతో పాటు ర్యాలీ నిర్వహించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేశారు. వెంకట్‌రెడ్డినగర్‌లోని పలువురు మహిళా మండలి నేతలకు ఆయన పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మహిళలకు అందరికీ అన్నగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ భోగరాజు, వెంకటాచారి, కంచర్ల సోమిరెడ్డి, గడ్డం వెంకట్ సాయి, నాగుల శ్రీనివాస్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

మల్లాపూర్: ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపిస్తే యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్‌లో స్వాగత్ కాన్వెన్షన్‌లో ఉప్పల్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గొల్ల కురుమల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయిజెన్‌శేఖర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మల్లేష్ యాదవ్, సర్వబాబు, అల్లాడి కృష్ణ యాదవ్, పల్లె కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కేశబోయిన మహేష్‌యాదవ్, మధు యాదవ్, బాలయ్య యాదవ్, సర్వ సత్తయ్య, గడ్డం కృష్ణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయం

సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పనిచేస్తుందని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ భవానీనగర్ కాలనీకి చెందిన రవీందర్‌యాదవ్‌తో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బండారి లక్ష్మారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చాలా మంది చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి

నాచారంలో.. నాచారంలోని మసీదులు, ప్రార్థనల మందిరాల వద్ద కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గ్రేటర్ బీఆర్‌ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ ప్రచారం చేశారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలకు కండువాలు కప్పుతున్న బీఎల్‌ఆర్


బండారి లక్ష్మారెడ్డిని గొంగడితో సత్కరిస్తున్న యాదవులు


కళ్యాణపురి మజీద్ వద్ద బ్యాలెట్ నమూనా చూపుతున్న బన్నాల ప్రవీణ్ తదితరులు

అభివృద్ధికి పట్టం కట్టండి

ఉప్పల్: వచ్చే ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌లు విజ్ఞప్తి చేశారు. చిలుకానగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ బాక్స్‌లో మూడవ నంబర్ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముస్లిం మైనార్టీలతో కలిసి వారికి బ్యాలెట్ నమూనా చూపుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజ్‌కుమార్, ఇర్షాద్ ఖాన్, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, బాలకృష్ణ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి పూజల్లో బీఎల్‌ఆర్

కుషాయిగూడ: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతిని పురస్కరించుకొని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో ఉన్న విగ్రహానికి బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై పూలమాల వేసి ఆరాధనలో పాల్గొన్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మల్లికార్జునచారి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి


వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో..